గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజ శేఖర్ రెడ్డి

ఏం.ఎ.సి.ఎం.ఏ.నెం.1599/2015

**తీర్పు:**

XIII అదనపు చీఫ్ జడ్జి (ఎఫ్.టి.సి), సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ వారు ఓ.పి.సంఖ్య.1750/2011లో తేది.29-10-2013నాడు జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ అప్పీలు దాఖలు చేసిరి. ఈ కేసులోని అప్పీలు దారులు, వారి కుమారుడు మోటారు వాహన ప్రమాదములో చనిపోయినందున మోటారు వాహన చట్టము క్రింద, నష్టపరిహారము కొరకు ఓ.పి.ని దాఖలు చేయగా, క్రింది కోర్టు వారు అట్టి ఒపీని కొట్టివేసిరి.

ఈ కేసులో అప్పీలుదారులు తెలిపినదేమనగా, సాక్ష్యాలను ప్రవేశ పెట్టుటకు అయ్యే ఖర్చులను చెల్లించనందున క్రింది కోర్టు వారు ఓ.పి.ని కొట్టివేసినారు. అయితే, పిటిషనర్ల తరపు న్యాయవాది తేది.29-10-2013న ఖర్చులను చెల్లించెననియూ, దాని రశీదును మెమోతో పాటు క్రింది కోర్టులో దాఖలు చేసెననియూ, కోర్టు దానిని పరిగణలోనికి తీసుకోకుండా, ఓ.పి.ని కొట్టి వేసెననియూ మనవి చేసెను.

ఇరువైపుల వాదనలు విన్నాము.

అప్పీలుదార్ల తరపు న్యాయవాది ఈవిధముగా మనవి చేసెను. సిటీ సివిల్ కోర్టు లీగల్ సర్వీసెస్ అధారిటీ వారు తేది.29-10-2013న, రూ.300/- అందినట్లుగా జారీ చేసిన రశీదు నకలును మేటిరియల్ పేపర్స్ తో పాటు దాఖలు చేసిరనియూ, మరియు ఒరిజినల్ (అసలు) రశీదును మెమోతో పాటు ట్రయల్ కోర్టులో దాఖలు చేసిరనియు పేర్కొనెను.

వాస్తవానికి, మోటారు వాహనాల చట్టము, 1988 అనునది ఒక ప్రయోజనకరమైన చట్టము. దాని వలన, మోటారు వాహన ప్రమాదములో గాయపడిన వారికి, మరణించిన వ్యక్తులకు సంబంధించి, వారికి నష్టపరిహారము ఇవ్వబడుతుంది.ప్రస్తుత కేసులో అదే రోజు ఖర్చులు చెల్లించిరి. మరియు ఓ.పి.ని కొట్టివేసిరి.అందువలన, వివాదాస్పద ఉత్తర్వును కొట్టివేయుట సముచితమని నా అభిప్రాయము.

ఆ ప్రకారముగా, అప్పీలు ఆమోదించబడెను.XIII అదనపు చీఫ్ జడ్జి (ఎస్.టి.సి), సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ వారు తేది.29-10-2013 నాడు ఓ.పి.సంఖ్య.1750/2011లో జారీ చేసిన ఉత్తర్వు కొట్టివేయబడెను. మరియు కేసును క్రింది కోర్టుకు త్రిప్పి పంపడమైనది.క్రింది కోర్టు వారు తేది.29-10-2013 నాటి అసలు రశీదును దాఖలు చేసినారా, లేదా అను విషయమును పరిశీలించి, ఓ.పి.ని పరిష్కరించవలెను.

ఫలితముగా, ఇతరత్రా పిటిషన్లు పెండింగ్ లో ఉంటే, అవి కూడా పరిష్కరించబడెను.

**ఎ.రాజ శేఖర్ రెడ్డి, న్యాయమూర్తి**

తేదీ.20.11.2015